# అక్క చెప్పిన స్టేజి!

-సర్వజిత్

రావి చెట్టు క్రింద కండక్టర్ చుట్టూ ఈగల్లా ముసిరేశారు ప్రయాణీకులు.

వాళ్ల వాళ్ల ఊళ్లకి టిక్కట్ ఇమ్మంటూ, తోసుకుంటూ, అరుచుకుంటూ కండక్టర్ మీద పడిపోతున్నారు జనం.

కసురుతూ, అరుస్తూ టిక్కట్లిస్తున్నాడు కండక్టర్.

టిక్కట్ తీసుకున్న వాళ్ళు బస్సులో సీట్లు వెతుక్కుంటున్నారు.

ఇంకా టిక్కట్ తీసుకోని వాళ్ళు సీట్లు మీద జేబురుమ్మాళ్ళు, పుస్తకాలు, పెట్టె, బేడా పరచి రిజర్వు చేసుకుంటున్నారు.

కండక్టర్ టిక్కట్ల తతంగం ఇరవై నిముషాలకి ముగిసింది.

"ఏరా అయ్యిందా" అంటూ బడ్డీ హోటల్ నుంచి బయటి కొచ్చాడు డ్రైవరు.

"ఆ..... ఎక్కు" అన్నాడు కండక్టర్.

డ్రైవరు సీటుముందు కూర్చున్నాడు.

"ఎవరేనా టిక్కట్లు తీసుకోవాలా? టిక్కట్ లేనివాళ్ళు బండి దిగండి." అని కండక్టర్ రెండు సార్లు అరిచాడు.

బస్సులో జనాన్ని లెక్కవేసుకుంటుంటే గేటు దగ్గరొక ఆమె : "కండక్టరు గారూ ఈ పిల్లకి రాజోలు వచ్చాక ఓ పాలి చెప్పండి" అన్నది.

"అలాగే టిక్కట్ తీసుకున్నావా" కండక్టర్ అడిగాడు.

"తీసుకున్నా బాబు. ఆ పిల్ల దగ్గరే అంది. ఏ పిల్లా టిక్కట్ జాగ్రత్త" ఆ పదేళ్ల పిల్లని హెచ్చరించిందామె.

"సరే కూర్చో" అని ఆ పిల్లకి చెప్పి కండక్టర్ బస్సులో జనాన్ని లెక్కపెట్టి ఇచ్చిన టిక్కట్లకి సరిపోయిందనుకున్నాక 'రైట్' చెప్పాడు.

"బాబూ పిల్లకి మర్చిపోక చెప్పండి ఆ స్టేజీకాద." మళ్ళీ గేటుదగ్గరామె గుర్తు చేసింది.

తలూపాడు కండక్టర్.

బస్సు బయలు దేరింది.

పల్లెటూళ్లలో అలా చిన్న పిల్లల్ని ఎక్కించడం కండక్టర్‌కి చెబితే దగ్గర స్టేజిలలో దింపడం మామూలే.

ఎర్రటి కంకర రోడ్డు మీద బస్సు పుష్పక విమానంలా వెళ్లిపోతోంది.

బస్సు వెనకాల అంతెత్తు లేచిన బూడిదలో బస్సు కనపట్టల్లేదు.

ఆ రోడ్లూ, ఆ గ్రామాలూ ఆ బస్సుల కలవాటే. ఆ బస్సులు జనాలకి అలవాటే.

మొత్తం మీద పరస్పరం సర్దుకు పోతున్నారు విధిలేక సర్కారు వారి ధర్మమా అంటూ.

ఇంతలో ఏదో స్టేజిలో బస్సు ఆగింది.

"ఇదేనాండి మా అక్క చెప్పిన స్టేజి?" చటుక్కున లేచి అడిగిందా పిల్ల. "కాదు కూర్చో". అన్నాడు కండక్టర్.

కొంత దూరం వెళ్లాక బస్సు రోడ్డు ప్రక్కగా ఆగింది.

"ఇదేనాండి మా అక్క చెప్పిన స్టేజి?" మళ్ళీ కంగారుగా అడిగిందా పిల్ల.

"ఇది స్టేజి కాదు. కూర్చో" అన్నారెవరో.

ఎదురుగా మరో బస్సు వస్తుంటే ఆ బస్సుకి దారివ్వడానికి ఇది ఆగాల్సి వచ్చింది.

ఎందుకంటే అవన్నీ స్వాతంత్ర్యం రాక ముందు వేసిన రోడ్లు.

ఇలా బస్సు ఆగినప్పుడల్లా ఆ పిల్ల కంగారుగా అలా అడుగుతూనే ఉంది.

స్టేజి ఎక్కడ దాటి పోతుందో నన్న భయం ఆ పిల్లది మరి.

మొదట్లో ఎవరూ పట్టించుకోలేదు గానీ తర్వాత ఆ పిల్ల లేచి అడిగినప్పుడల్లా ప్రయాణీకులు గొల్లు మనడం మొదలెట్టారు.

చూసి చూసి కండక్టర్ ఇక భరించ లేక అన్నాడు:

"చూడు పిల్లా. మీ అక్క చెప్పిన స్టేజి వచ్చినప్పుడు నేను చెబుతాను. ఊరికే నస పెట్టక కూర్చో."

దాంతో ఆ పిల్ల బిక్క ముఖం పెట్టుకుని కూర్చుండి పోయింది.

ఏవేవో స్టేజి లొస్తున్నాయి. జనం ఎక్కుతున్నారు. దిగుతున్నారు. బస్సులోకి పాతవాళ్ళు పోయి కొత్త వాళ్లొస్తున్నారు.

ఆగిన ప్రతి స్టేజిలోనూ ఆశగా చూస్తోంది ఆ పిల్ల కండక్టర్ ఏమైనా చెబుతాడేమోనని.

కండక్టర్ టిక్కట్‌లు ఇచ్చే హడావుడిలో ఉంటున్నాడు.

అడిగితే ఇందాకటిలా కసురుతాడేమోనని మౌనంగా ఉండిపోయిందా పిల్ల భయంతో.

బస్సులో ఒకళ్లిద్దరి కివ్వాల్సిన చిల్లర ఇచ్చేసి కేష్ బేగ్‌లో నోట్లు దొంతరగా పెట్టుకుంటున్న కండక్టర్‌కి చప్పున జ్ఞాపకం వచ్చింది ఆ పిల్ల అడిగే స్టేజి.

ఒక్కసారి ఆ పిల్లకేసి చూశాడు.


బిక్కు బిక్కుమంటూ కూర్చున్నది.

బస్సులో జనంకేసి చూశాడు.

ఎవరి గొడవలో వాళ్ళున్నారు.

నిజానికి ఐదు నిముషాల క్రితమే ఆ పిల్ల అడిగే స్టేజి దాటి పోయింది.

టిక్కట్ల హడావుడిలో ఆ విషయం గుర్తుకు రానందుకు తిట్టుకున్నాడు. బస్సులో ఏ ఒక్కరూ ఆ



విశేషం?" వేళాకోళంగా అడిగింది రేణు.

"ఏం పెళ్ళో పోనిస్తూ!" విసుగుదల చూపించింది ఉష, ఈజీఛేర్‌లో కూర్చుంటూ.

ఆమె మాటలకి విస్తుపోయింది రేణు.

"ఏం? పెళ్లి చేసుకోవా?" అడిగింది.

"చేసుకొంటాను!" అటూ యిటూ చూస్తూ అంది.

"మరి?"

"నీ సహాయం కావాలి." అని ఆగి "నీతో వుండే ఆమె లేదా?" అడిగింది నెమ్మదిగా.

"ఆమెది డే డ్యూటీ! నాది పస్ట్‌నైట్!" చెప్పింది.

"నీ సహాయం కావాలి రేణూ! ప్లీజ్ కంటు మై రెస్క్యూ" మరోసారి అర్థించింది.

"నా సహాయమా?" ఆశ్చర్యపోయింది రేణు.

"అవును! ముమ్మాటికీ నీ సహాయమే!"

"..........."

"ఈ పెళ్లి నాకిష్టం లేదు!"

అదిరిపడింది రేణు.

"ఏం? వేళాకోళమా?" సీరియస్‌గా అడిగింది.

"లేదు రేణూ! ఇది నిజం! ఈ విషయం యిప్పటి వరకూ ఎవరికి చెప్పలేదు. అమ్మకి కూడా! నీవే నన్నీ ఆపద నుంచి కాపాడాలి! ప్లీజ్!"

చేయి పట్టుకొని బ్రతిమాలింది.

ఏం మాట్లాడాలో, ఎలా చెప్పాలో అర్థం కాక మౌనం వహించింది రేణు.

"ప్లీజ్ హెల్ప్ మీ!" ప్రాధేయపడింది.

"ఏం? ఎందుకిష్టం లేదు? మీ బావగారికి కూడా అందమూ ,ఐశ్వర్యమూ వున్నాయ్! అంతకన్నా కోటీశ్వరుడు భర్తగా కావాలా నీకు?"

"నా పరిస్థితిని అర్థం చేసుకొని వుంటే యిలాంటి ప్రశ్నలు వేయవ్ రేణూ! నేనూ, చంద్రశేఖర్ ప్రేమించుకొన్నాం! అతణ్ణి బహుశః నీవు చూసి వుండవ్!"

"చంద్రశేఖర్ అంత అందగాడా?"

"పెద్ద అందగాడు కాకపోయినా కురూపి మాత్రం కాదు! అతనికి మనసిచ్చాను. అతనూ నన్ను ప్రేమిస్తున్నాడు."

ఆమె వ్యవహారం రేణుకి నచ్చలేదు.

"ఈ ప్రేమ వివాహాల మీద నాకు మంచి అభిప్రాయం లేదు ఉషా! ఈ కాలంలో యువతీయువకులకి పట్టుకొన్న జాడ్యం యిది! ఎవరైనా ఎర్రగా బుర్రగా కన్పిస్తే వారి మీదకి మనసు పోతుంది. మనసు చంచలమైంది. చపలమైంది కూడా. తరచుగా కల్సుకొంటూ వుంటే అభిమానం పుట్టుకొస్తుంది. ప్రేమిస్తున్నట్టు భ్రమ కలుగుతుంది. అదో తృష్ణ!వాంఛలు చెలరేగుతాయ్! పిచ్చెక్కుతుంది. ఆలోచనా శక్తి నశిస్తుంది. తొందర పడ్డావో అగాధంలో పడినట్టే! మగవారికే బాధలూ వుండవ్! ఆడవారే ఫలితాన్ని అనుభవించాల్సి వస్తుంది. నీ వేమీ తొందర పడలేదు కదా!"

అనుమానంగా, జాలిగా అడిగింది రేణు.

"నో నో! నేనంత అమాయకురాల్ని కాదు!"

తల అడ్డంగా వూపింది ఉష.

"అయితే పరవాలేదు! ఎంత గడుసువారైనా ఉద్రేకంలో తప్పటడుగులు వేస్తారు వుషా! నా మాట విని పిచ్చి పిచ్చి ఆలోచనలు కట్టిపెట్టి మీ బావను చేసుకొని హాయిగా కాపురం చేసుకో! ఈ విషయం యింకెవరితోను అనకు! నీ శ్రేయస్సు కోరే స్నేహితురాలిగా నా సలహా యిదే!"

నచ్చచెప్ప బోయింది రేణు.

"ఈ సలహా యిస్తావని తెల్సు!" చీకాకు పడింది ఉష.

"నిదానంగా ఆలోచించు! నీ భావి జీవితం ఏ బాటలో నడిస్తే ఉజ్వలంగా వుంటుందో వూహించుకో! ఒక్కగా నొక్క కూతురివి! తలిదండ్రులకి ఆవేదన కలిగించకు! మనస్తాపం తెచ్చి పెట్టకు! ఆవేశపడకుండా ఆలోచించు!"

"రోజుల తరబడి ఆలోచించే ఈ నిర్ణయానికి వచ్చా! నా నిర్ణయం మారదు! నీ సహాయం కోసం వచ్చాగానీ సలహా కోసం మాత్రం కాదు!"

"నా సహాయం కావాలా? ఏవిధంగా చేయగలను?" అడిగింది రేణు ఆమె ఎంచుకొన్న మార్గం తెల్సుకోవాలని.

"తప్పకుండా చేయగలవ్! ఈ విషయం నీ ద్వారా మా అత్తయ్యకి, ఆమె ద్వారా మా తల్లికి తెలియాలి!"

నిర్ఘాంత పోయింది రేణు.

"నేనూ నీలాగే పెళ్లి కాని పిల్లనే ఉషా! ఆ కుటుంబంతో చాలా సన్నిహితంగా వుంటున్నానని నీకు తెల్సు! మీ పెళ్లి తప్పి పోడానికి నేను కారకురాలనయ్యానన్న



# నిశ్శబ్ద సంగీతం

అపనిందను నేను భరించలేను! అది మరో విధంగా పరిణమించొచ్చు! ఈ వ్యవహారంలో నన్నిరికించొద్దు ప్లీజ్!"

విలవిల్లాడింది రేణు.

కొన్ని నిమిషాలు మౌనంగా గడిచాయ్.

"అయితే యింట్లోంచి పారిపోవడం వక్కటే మార్గం!" అంది ఉష దృఢంగా.

ఆమె తెగింపుకి అదిరి పడింది రేణు.

"నీవింత పిరికి దాన వనుకోలేదు ఉషా! ఈ పెళ్ళి నీకిష్టం లేదని మీ అమ్మగారితో ధైర్యంగా చెప్పేయ్!"

"అమ్మ మొహం చూసి చెప్పలేకుండా వున్నా!"

"కారణం?"

"బావని చేసుకొంటానని కొండంత ఆశతో వున్నారు! పెళ్ళి ప్రయత్నాలు సాగి పోతున్నాయ్ కూడా!"

"అయితే అతనితో లేచి పోతానంటావా?"

"మరో మార్గం కన్పించడం లేదు!"

ఆలో చనలో పడింది రేణు. మొహానికి పట్టిన చెమటని తుడుచుకొంది ఉష. సీలింగ్ ఫాన్ స్పీడ్‌గా తిరగడం లేదని గమనించింది. లేచి స్పీడును హెచ్చించింది. రేణు ముఖ కవళికలను ఆశగా చూస్తూ ఉండి పోయింది.

"రేణు ఏమాలోచిస్తోంది? ఏదైనా ఉపాయం చెబుతుందా? అత్తయ్య దగ్గర ఆమెకు చనువెక్కువ! మాటల సందర్భంలో ఆ విషయం చెప్పొచ్చు! టైము లేదు! ఈ సాయంత్రవే పనిగట్టుకొని వెళ్ళి అత్తయ్యతో చెప్పమనాలి!"

ఉష ఆలోచనలు ఉషవి! కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా గడిచాయ్.

"ఉషా!" అంది రేణు నిశ్శబ్దాన్ని చీలుస్తూ.

"చెప్పు రేణు!" అంది ఉష ఉద్వేగంగా.

"ఈ ప్రేమ వివాహాల మీద నాకు మంచి అభిప్రాయం లేదు ఉషా! అది నవలల్లోనూ, సినిమాల్లోనూ మాత్రవే సుఖాంతం అవుతాయ్. నిజ జీవితంలో చాలా కష్టం. పెద్దలు ఆమోదించక పోతే అనేక కష్ట నష్టాలకి గురికావల్సి వస్తుంది. వేరే ఆలోచనలు పెట్టుకోక మీ బావని పెళ్ళి చేసుకొని హాయిగా వుండు!"

నిట్టూర్చింది ఉష.

"మళ్ళీ మొదటి కొచ్చావ్!" అంది అసహనంగా.

"నా మాట విను! వివేకంతో ఆలోచించు!"

"నో! నే చెప్పానుకదా! నీ సలహా కోసం రాలేదని!"

ఆవేశ పడ్తూ లేచి నిలబడింది ఉష.

"అయితే ఏం చేయాలనుకొంటున్నావ్!" తానూ లేచి నిలబడి అడిగింది రేణు.

"నువ్ సాయం చేస్తావేమోనని కొండంతాశతో వచ్చా! ఇక నా ప్లాట్లునేపడ్తా! శేఖర్ని చేసుకొందుకే నిశ్చయించుకొన్నా!" చికాగ్గా అనేసి విసురుగా బయటకు నడిచింది ఉష.

* * * *

ఆదివారాల్లోనూ, శలవు దినాల్లోనూ గోల్కొండకోట చాలా రద్దీగా వుంటుంది. కలకల్లాడుతూ వుంటుంది. మామూలు రోజుల్లో విజిటర్లు పలచగా వుంటారు. ఆరోజు బుధవారం. జనం చాలా తక్కువగా వున్నారు. ఉషా శేఖర్ లిద్దరూ కొంత వరకూ కొండెక్కి ఒక చోట నిర్జన ప్రదేశాన్ని ఎంచుకొని కూర్చున్నారు. గాలి బాగా వీస్తోంది. చెదరిన ముంగురులు ఉష మొహం మీద పడుతున్నాయ్. దగ్గరగా జరిగి ఆమె వదనాన్ని తిలకిస్తున్నాడు శేఖర్. ఉష చాలా అందంగా కన్పిస్తోంది.

"వచ్చే నెల్లో నా పెళ్ళి చేద్దామనుకొంటున్నారు!"

అంది ఉష సీరియస్‌గా.

వెనక్కు జరిగి నిటారుగా కూర్చున్నాడు శేఖర్.

"ఇంతటి శుభవార్త చెప్తూ అలా ఆముదం తాగిన దానిలా మొహం పెట్టావేంటి?" అడిగాడు ఆశ్చర్యంగా.

"అబ్బ! ఆశ! నీతో కాదు! మా బావకిచ్చి చేస్తామంటున్నారు!"

షాక్ తిన్నాడు శేఖర్.

"నువ్వొప్పుకొన్నావా?"

"నా అంగికారం అడిగేరు కనుకనా చెప్పడానికి!"

"అయితే పర్వాలేదు!" అన్నాడు తేలిగ్గా.

"అంటే?" అడిగింది అర్థంగాక.

"నిన్నడిగినప్పుడు చెప్పేయ్!"

"ఏమని?"

"అదే! శేఖర్ని తప్ప ఎవర్ని చేసుకోనని!"

"అడక్క పోతే?"

శేఖర్ గొంతులో పచ్చి వెలక్కాయ చిక్కుపడింది.

"ఇదే వచ్చింది మనవాళ్ళతో! ఆ పిల్ల నచ్చిందా అని మగవాడ్నే అడుగుతారు గానీ ఆ అబ్బాయి బాగున్నాడా అని అమ్మాయిని అడగరు! తన జీవిత భాగస్వామిని ఎంచుకొనే అవకాశం ఆడదానికివ్వరు! ఆమె అంగికారంతో ప్రమేయం లేనట్లు ప్రవర్తిస్తారు! పెళ్ళి ఖాయం చేస్తారు". విసుక్కొన్నాడు.

"ఆవిషయాలన్నీ ఎందుకు? ఇప్పుడు నన్నేం చేయమంటావ్?" అడిగింది అసహ్యంగా.

"ధైర్యంగా మీ అమ్మగారితో చెప్పేయ్!" సలహా యిచ్చాడు.

"అమ్మ బాబోయ్!" భయపడింది ఉష.

"బాబుతో చెప్పాలంటే భయం గానీ అమ్మతో చెప్పడానికేం?"

"చెప్పాలనే చాలాసార్లు ప్రయత్నించాను శేఖర్! అమ్మ మొహం చూస్తుంటే ఆ విషయం ఎత్తలేకుండా వున్నా!"

"పోనీ లెటరు రాసి అందించు!"

"ఉహు! లాభం లేదు!"

"మరేం చేస్తావ్! మీ బావనే చేసుకో!" కోపగించుకొన్నాడు. ప్రియుడ్ని ప్రసన్నం చేసుకోవాలని లాలనగా అంది.

"మన వ్యవహారం మరో వ్యక్తి ద్వారా వాళ్ళకి తెలియాలి శేఖర్! అలాతెల్సాక వాళ్ళ ప్రవర్తన ఎలా వుంటుందో గమనించాలి! నన్ను నిగ్గదీసి అడిగితే ధైర్యం చేసి చెప్పేస్తా!" అంది.

## శివోక్తం

(ప్రఖ్యాత కన్నడ కవి సర్వజ్ఞ వచనాలు ఆధారంగా)

నీటబుట్టిన మాత్రాన మేటి ముత్తి
యమ్ము, వార్ధి సంగము గోరి యరుగదెపుడు
అలఘు సంసార జలధిని నవఘళించి
జ్ఞాని సంసార వారికై జనుట కల్ల.

పులుపు లన్నియుంగన నిమ్మ పులుపు మేటి
నీలి కాంతులలో తరుణాళి మేటి
మంచి గుణములలో న నమ్మకము మేటి
చూడ దేవుళ్ళ నందర, శూలి మేటి

ఉరుతర శుభదయో కాశియందున్నగాని
ఉదధి గర్భస్థ కుహరాన నున్నగాని
ఉగ్ర వీరభద్రుని చెంత నున్నగాని
విధిని దాటంగ నేరికి వీలుగాదు.

–కనమలూరు వెంకట శివయ్య

ఆలోచనలో పడ్డాడు శేఖర్. ఒక్కక్షణం ఆగి "ఏవిటాలోచిస్తున్నావ్?" అడిగింది.

"మన వ్యవహారం వాళ్ళకి తెలియాలి! అంతేగా?" అడిగాడు సాలోచనగా.

అవునన్నట్లు తలూపింది ఉష.

* * * *

భర్త ఫోనులో చిరబుర లాడుతుంటే హాల్లోకి వచ్చింది పార్వతమ్మ. కోపంగా రిసీవర్ని క్రేడిల్ మీదకి విసిరారు రామనాథంగారు. భర్త కోప కారణం తెలీక కంగారు పడింది పార్వతమ్మ.

వెనక్కి తిరిగి భార్యను చూసి

"ఉషని పిలు!" గర్జించారు.

అంత కోపంలో భర్తను ఎన్నడూ చూడని పార్వతమ్మ భయంతో గడగడ లాడింది.

"ఇంట్లో లేదు! వాళ్ళత్తయ్య గారింటికి వెళ్ళింది!" చెప్పింది నెమ్మదిగా.

"మేనత్తింటి కెళ్ళిందా? ఆ చంద్రశేఖర్‌తో షికార్లు కొట్టడాని కెళ్ళిందా?"

భర్త మాటలకి ఆశ్చర్య పోయింది పార్వతమ్మ.

"మీ చెల్లెలు గారింటికే వెళ్ళింది!" అంది తగ్గు స్వరంలో భయంగా.

"రాస్కెల్! ఈ మాటు రానీ! కాళ్ళు విరగ్గొడ్తా! పెద్ద కుటుంబంలో ని వాడుకదా! వస్తున్నాడు అని ఊరుకొన్నా! ఉష మీద ప్రేమ బాణాలు వేస్తున్నాడన్న మాట!"

పళ్ళు కొరికారు.

"ఏవిటండీ మీరు చెప్పేది? మీకెవరు చెప్పారు?" విలవిల్లాడింది పార్వతమ్మ.

"వాళ్ళమ్మ! వర్ధనమ్మట! అమలాపురం నుంచి ఫోను చేసింది! ఎంత ధైర్యం! మీ అమ్మాయీ మా అబ్బాయీ ప్రేమించుకొన్నారు. వాళ్ళ పెళ్ళి జరిపించడం మన పెద్దల బాధ్యత అని నాకు హిత బోధ చేస్తోంది. అయినా నీ కూతురుకేం బుద్ధిలేదు! ఒక వైపు పెళ్ళికి ముహూర్తం పెట్ట బోతూంటే పరాయి వాడితో ప్రేమకలాపాలా?"

నిప్పుల మీద నిలబడ్డారు రామనాథం గారు.

"ఇందులో నిజం ఎంతో అబద్ధం ఎంతో తెల్సుకోకుండా ఏవిటండి ఆ కేకలు! అందరకి వినబడ్తాయి. ఉష రానీయండి! అన్ని విషయాలూ తెల్సుకుందాం! ఈ ఫోనులో ఏదో మోసం వుందని నా అనుమానం! ఉష నాబిడ్డ. దానికలాంటి విషయాలు తీలీవ్! ఈ సంగతి ఎవరితో నైనా అనేరు! మీకసలే ఆవేశం ఎక్కువ!" భర్తని శాంతింప జేయాలని ప్రయత్నించింది.

ఫోను దగ్గరకెళ్ళి ఏదో నంబరు డయల్ చేసారు రామనాథంగారు.

"ఎవరూ? రమా?"

"............"

"ఉష అక్కడుందా?"

భయంగా భర్త మొహంలోకి చూస్తూ వుండి పోయిందామె.

"అహ! ఏం లేదు! తొందర్లేదు!" అనేసి రిసీవర్ని పెట్టేసారు. పార్వతమ్మ మనసు తేలిక పడింది.

"మీదంతా అనుమానమేనండి! మనమ్మాయి అలాంటిది కాదు!" తన అభిప్రాయాన్ని మరోసారి తెలియ చేసింది.

రామనాథంగారు మాట్లాడలేదు.... సోఫాలో చతికిల బడి ఆలోచనలో మునిగారు.

భర్తను సముదాయించినా పార్వతమ్మకి కూతురి ప్రవర్తన ఆ క్షణంలో అనుమానంగానే తోచింది. ఆ చంద్రశేఖర్ చీటికి మాటికీ యింటికి వస్తూ వుంటాడు. ఉషతో చాలా సేపు కబుర్లు చెప్పి వెళ్తాడు. ఇలాంటిది జరుగ కూడదనే కూతుర్ని చాలా సార్లు మందలించింది కూడా.

"పెళ్ళి కావల్సిన పిల్లవి! వాడితో కబుర్లేవిటే?" అని.

"వస్తున్నాడు! పొమ్మన గలవా? పైగా మినిష్టరు గారి బావమరది! మర్యాద కోసం, సభ్యత కోసం ఆ తర్వాత కాలక్షేపం కోసం బాతాఖానీ కొడ్తున్నా! రావద్దని ఖచ్చితంగా చెబితే రాడనుకో! అతనితో అమర్యాదగా ప్రవర్తించానని నాన్న గారికి తెలిస్తే మనిద్దర్ని తిడతారు!" అనేది.

(ఇంకాఉంది)


## జాతీయ భాషా సమైక్యతా గ్రంథములు ◊ సాంకేతిక విజ్ఞాన గ్రంథములు

| | | | |
|---|---|---|---|
| 30 రోజులలో | తమిళ భాష | వెల రూ. | 7.50 |
| ,, ,, | హిందీ భాష | వెల రూ. | 7.00 |
| ,, ,, | కన్నడ భాష | వెల రూ. | 8.00 |
| ,, ,, | మలయాళ భాష | వెల రూ. | 7.50 |
| ,, ,, | సంస్కృత భాష | వెల రూ. | 7.00 |
| ,, ,, | ఆంగ్ల భాష | వెల రూ. | 11.00 |
| ,, ,, | ఉర్దూ భాష | వెల రూ. | 8.50 |
| ,, ,, | మరాఠి భాష | వెల రూ. | 6.50 |
| ,, ,, | బెంగాళీ భాష | వెల రూ. | 4.50 |
| ,, ,, | పంజాబి భాష | వెల రూ. | 6.00 |
| ,, ,, | గుజరాతి భాష | వెల రూ. | 5.50 |
| | ఆంగ్ల సంభాషణము | వెల రూ. | 7.30 |
| | బాలాజీస్ ఈసి వే టు స్పీక్ ఇంగ్లీష్ | వెల రూ. | 19.75 |

పైకనుబరచిన పుస్తకములన్నీ తెలుగుమూలంగా ఇతర భాషలను వ్యాకరణ రీతిగా వ్రాయుటకు, చదువుటకు, మాట్లాడుటకు, వుపకరించు గొప్ప గ్రంథములు. పుస్తకమును కొనదలచేవారు పుస్తకము వెలతో రూ. 3.50 చేర్చి M.O. పంపండి.

| | | |
|---|---|---|
| ట్రాన్సిస్టర్ రేడియో | వెల రూ. | 5.75 |
| ట్రాన్సిస్టర్ రిపేరింగ్ | వెల రూ. | 5.75 |
| హౌస్ వైరింగ్ | వెల రూ. | 8.50 |
| మోటార్ రీవైండింగ్ Part I | వెల రూ. | 11.50 |
| మోటార్ రీవైండింగ్ Part II | వెల రూ. | 12.75 |
| T.V. మెకానిజం | వెల రూ. | 15.00 |
| టేప్ రికార్డర్ | వెల రూ. | 8.75 |
| మోటార్ మెకానిజం | వెల రూ. | 8.75 |
| రెఫ్రిజిరేషన్ & ఎర్‌కండిషన్ | వెల రూ. | 8.75 |
| మోడరన్ ఫోటోగ్రఫి | వెల రూ. | 18.50 |
| లేత్‌వర్క్స్ | వెల రూ. | 6.75 |
| గ్యాస్ & ఆర్క్ వెల్డింగ్ | వెల రూ. | 7.75 |
| మెటల్ & షీట్‌మెటల్ | వెల రూ. | 6.25 |

పై కనుబరచిన పుస్తకములన్నీ స్వయముగా తయారుచేసి కొనుటకు వాటిలో రాగల చిక్కులను రిపేరు చేసుకొనుటకు ఆయా భాగముల పటములతో అతి సులభముగా అర్థమగునట్లు వివరించబడి యున్నవి.

BP
**BALAJI PUBLICATIONS**
**103, PYCROFTS ROAD MADRAS-600 014**